ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

| సంపటి : 3 | సంచిక :349 | హైదరాబాద్ | ఆదివారం | అక్టోబర్ 11 2026 | పేజీలు : 4 వెల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

# నె కోరిగిన సంజీవ్ జీవిత చరిత్ర

## ౨౦౦౬ అక్టోబర్ 11న బోనాల గ్రామంలో ఉదయం 5 గంటల సమయంలో ఓ విప్లవ ధృవతార నేలరాలింది

మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి మండల్: మలుపల్లి గ్రామంలో ఆ ధ్రువతార ఈ నేల అంతటికి వెలుగుచూపి వెళ్ళింది ఆ తార కామ్రేడ్ సంజీవ్, సంజీవ్ అంటేనే కళ్ళ ముందు కనిపించే ఓ నిలువెత్తు నిజాయితీ పలుచని మీసం దవడ కింద మాత్రమే మొలిచినం గడ్డం తేజో వంతమైన ముఖం అతిగా ప్రజా ఆదరణ పొందిన వ్యక్తి కామ్రేడ్ సంజీవ్,కవులు, కళాకారులకు సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తి నింపిన వ్యక్తి కామ్రేడ్ సంజీవ్.


ఓ పక్క చర్చలు మరో పక్క ఆంక్షలు

## అసలు ఎవరీ...సంజీవ్....?

అతనొక రచయిత, కవి ఓ మేధావి, ఓ విప్లవసేనానీ, అన్నిటికీ మించి మార్క్సిస్టు మేధావి, ఉద్యమ నేత, కామ్రేడ్ సంజీవ్ విప్లవం లోనే విప్లవం ఉందన్నాడు. గేరిళ్ళ యుద్ధమే అంతిమ మార్గం అన్నాడు నా జీవితమే విప్లవానికి అంకితం అన్నాడు నా మరణం ప్రజానీకానికి ఆదర్శమన్నాడు మామూలు పల్లెల్లో మలుపల్లి గ్రామంలో రైతు కుటుంబం లో జన్మించిన మంతూరి హన్మంతు, బుధమ్మా ల 6 వ సంతానంగా జన్మించినాడు సంజీవ్ సుదీర్ఘ అంతరంగా మధనం తర్వాత రాచరికపు వైభవ లను సంపదలను పరిత్యజించి రాజ్యాన్ని ఆస్తిని కుటుంబాలను వీడి గడప దాటి సత్యాన్వేషితుడయ్యాడు జన్మ పునర్జన్మల రహస్యాన్ని సేదించాలని సంకల్పించి ధన్యుడు అయ్యాడు అతడు ఒక బుద్ధుడు అయ్యాడు, పేదరికం అణిచివేత అంటరానితనం ప్రజలను వెంటాడుతున్న తరుణంలో ఈ ప్రపంచాన్ని మార్చాలని పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కలలుగన్న వ్యక్తుల్లో సంజీవ్ ప్రథముడు,వడ్డించిన విస్తరి కాదు చింపిన విస్తరిగా జీవితం ఉన్న మనుషుల మధ్య ఆయన బాల్యం వారి మధ్య గడిచింది ,ఎవరి దుఃఖాన్ని చూసి కకా వికలమైందో ఆయన మనసు ఆ జాతి జనుల మధ్యలో ఒక దుఃఖ రహస్యాన్ని కనుగొనేందుకు ఆ ప్రజల కోసమే పరితపించి ఆ ప్రజలు గానే మారిపోయిన వ్యక్తి కామ్రేడ్ సంజీవ్,

## ప్రపంచ కమ్యూనిస్టు తత్వాన్ని వ్యక్తపరచ గల సామర్థ్యాలు కలిగిన సిపాయి కామ్రేడ్ సంజీవ్

చర్యకు చర్యగా మధ్య అతని దినచర్య పేదల మధ్య వినమృడై సంచరించడం ఆశ్రయం ఇచ్చిన పేదల ఇళ్లల్లో అతను మరీ నిరుపేదగా మెదలడం సంజీవ్ యొక్క గొప్ప లక్షణాలు చిరునవ్వుతో మాట్లాడుతూ తాను మాట్లాడుతున్న సమయంలో తన అందమైన మోము తను మాట్లాడుతున్న అంతసేపు ఎదుటి వాళ్లు కూడా ఇంకా కొద్దిసేపు మాట్లాడితే బాగుండు అనేలా మాట్లాడే తన యొక్క నైజం ఈ సమాజం ఎన్నటికీ తన రూపాన్ని మర్చిపోదు




## సంజీవ్ అడుగుపెట్టిన ప్రతిచోట జన సమూహ జీవన సౌందర్యం గుబాలించేలా చేసేవాడు

అనూహ్యంగా అదృశ్యమైనాడు ఎక్కడికెళ్లాడో తెలియదు కానీ అతను ఎక్కడున్నా విప్లవ అగ్గి రవ్వను రగిలిస్తాడు అనేది వాస్తవం. అతనికి తల్లిదండ్రులు పెట్టిన పేరు మంతూరి నాగభూషణం ఇంట్లో అందరూ ముద్దుగా పిలుచుకునే పేరు భూషణం విప్లవోద్యమంలో అతనికి సంజీవ్ అనే పదం మాత్రం ప్రజల గుండెల్లో లోతుగా నాటుకు పోయింది సంజీవ్ అలియాస్ నాగభూషణం జీవితాన్ని సంక్షిప్తంగా తెలుసుకుందాం 1973 ఆగస్టు 5న ఉమ్మడి మెదక్ జిల్లాలోని మల్లుపల్లి గ్రామంలో జన్మించాడు తండ్రి మంతూరి హనుమంతు తల్లి మంతూరి భూధమ్మ లకు 6వ సంతానంగా జన్మించాడు తండ్రి హనుమంతు బుధమ్మా గార్ల ధనవంతుల కుటుంబం నుండి వచ్చినవారు తండ్రి గ్రామంలోని ప్రజలందరికీ అన్ని విధాల సహాయం అందించేవాడు అలాగే తల్లి కూడా పొలం పనుల వద్ద తోటి కూలీలతో ఆనందంగా ఉంటూ వారికి ఎలాంటి ఆపద వచ్చినా వారందరికి,తన గ్రామానికి తల్లి పాత్ర పోషించింది భూదమ్మ

## ఆ కాలంలోనే స్త్రీకి సమాజంలో సమానమైన హక్కుకై మాట్లాడేది



అయితే సంజీవ్ చిన్నతనం నుండే వ్యవసాయ కూలీలను కూలీలుగా ఎన్నడూ చూడలేదు తనతో సమానంగా పక్కనే కూర్చోబెట్టుకునేవాడు వారి కష్టానికి తగ్గ వేతనం తండ్రితో ఇప్పించేవాడు గ్రామంలోనే మూడవ తరగతి వరకు చదివి తర్వాత చెప్పాల గ్రామంలో ఏడవ తరగతి వరకు చదివి మిరుదొడ్డి లో 10వ తరగతి వరకు చదివి సిద్దిపేటలో ఇంటర్ చదువు కోసం అడుగు పెట్టాడు ఏ గ్రామంలో తను విద్యాభ్యాసం చేసాడో ఆ గ్రామాలే అతనికి విప్లవ పాటలు నేర్పాయి సిద్దిపేటలో విద్యాభ్యాసం అతని జీవితాన్ని పూర్తిగా మార్చాయి. తర్వాత తను ఎదుగుతున్న తరుణంలో అతని చుట్టుపక్కల ఉన్న పరిస్థితులు అతను కలుస్తున్న ప్రజలు అతన్ని పూర్తిగా మార్చేశాయి ఆర్ఎస్ఎస్ అనే హిందూ మతంను వ్యతిరేకిస్తూ కమ్యూనిజం వైపు బాటలు వేసిన విప్లవసేనాని1992 ఏప్రిల్ 24న తన వివాహం జరిగింది. భార్య శారద వీరి కుటుంబం కూడా ధనవంతుల కుటుంబం నుండి వచ్చిన వారు అయితే వివాహ అనంతరం ఒక సంవత్సర కాలంలో గ్రామంలో సర్పంచ్ ఎలక్షన్ లో 1992లో పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగింది ఆ ఓటమే తన జీవిత విజయం వైపు నడిపిందేమో కాబోలు... ఈ తరుణంలోనే సంజీవ్ కు మొదటి సంతానంగా కొడుకు జన్మించడం జరిగింది. తన పేరు ఇష్టంగా పృథ్వీరాజ్ అని పెట్టాడు కానీ...కుటుంబ సభ్యులు ముద్దుగా ప్రశాంత్ అని పిలుస్తారు

## తను కలలుగన్న రాజ్యానికి పునాది ఉందనుకున్నాడు

ఈ తరుణంలోనే సంజీవ్ గ్రామంలోకి వచ్చిన కొన్ని విప్లవ పార్టీలను కలవడం విద్యార్థి సంఘాల్లో పనిచేయడం వంటివి చేస్తూ విప్లవాలకు పూర్తిగా ఆకర్షితుడయ్యాడు తన కొడుకు మొదటి పుట్టినరోజును అందరితో జరిపి తను పూర్తిగా అడవి బాట పట్టడం జరిగింది 1995లో విప్లవబాటిలోకి సిపిఎంఎల్ జనశక్తి పార్టీలోకి పూర్తి కార్యకర్తగా వెళ్లడం జరిగింది ఇతని విప్లవ గురువుగా దేగల సుభాష్ కీలక నేతగా జిల్లాలో ఉన్నారు. మరియు అప్పటికే విప్లవం వైపు తుపాకి పట్టి ఉద్యమరంగంలోకి దిగి కొందరు అమరులయ్యారు వారిని ఆదర్శంగా తీసుకుంటూ సంజీవ్ ఉద్యమ ప్రస్థానం మొదలైంది ఈ తరుణంలోనే ఉండాడి బాలన్న, నర్సారెడ్డి, బుర్ర శంకర్, భూపతి అన్న గార్లతో ఉద్యమ పరిచాలు ఏర్పడ్డాయి అప్పుడే విప్లవ పార్టీలో 1996లో చీరికలు ఏర్పడ్డాయి అయితే సంజీవ్ మాత్రం సిపిఎంఎల్ జనశక్తి వైపు అతి తక్కువ సాయుధులతో నిలబడ్డారు మిగతా కామ్రేడ్స్ అందరూ మే 17 లోకి వెళ్లారు అయితే సంజీవ్ కు క్యాడర్ అవసరం అప్పుడు గ్రామాల్లో తన మాటలతో పాటలతో గ్రామంలోని యువతను ఆకర్షితులను చేసి ఉద్యమం వైపు నడిపారు అయితే కొంతకాలం తర్వాత వీరి నాయకత్వంలో లొంగుబాట్లు అరెస్టులు జరిగిన తర్వాత మొదటిసారి సంజీవ్ను 1998లో కూడ వెళ్లి దళ కమందర్ గా పార్టీ ప్రకటించింది ప్రజల దుర్భర జీవితాలు అనారోగ్యం అలమటించి అనాథలను చూసి, తన గుండె చలించింది. వీరి కష్టాలను ఫలితాలను దోచుకునే దోపిడీదారుల పాలిట సింహస్వప్నమే గర్జించాడు దేశమంతా దోపిడి రాజ్యమేలుతుందని ప్రజలకు ప్రజాస్వామ్య హక్కులకై పోరాడిన ఉద్యమ సేనాని కామ్రేడ్ సంజీవ్ భౌగోళికంగా అన్ని రాజ్యాలు వేరువేరుగా ఉన్న అన్ని రాజ్యాల దేశాల ప్రజలు వారి జీవితాలు పరిస్థితులు ఒకే రకంగా ఉన్నాయని తెలుసుకున్నాడు దీనికి కారణాలు ఏంటి అని ఆలోచించాడు అధ్యయనం చేశాడు దీన్నంతటికి మూలం దోపిడి వ్యవస్థని గ్రహించాడు వ్యవస్థలో మార్పు రానిదే ప్రజల జీవితాలు మారవని దీనికి పరిష్కారం మార్గం సాయుధ పోరాటమేనని ఈ పోరాటాల ద్వారానే ఈ వ్యవస్థను మార్చవచ్చు అని నిర్ణయించుకున్నాడు తాను చదువుతున్న రోజుల్లోనే ఇంటర్లో బైపీసీ లో చేరి డాక్టర్ వృత్తి చేపట్టి ప్రజలకు సేవ చేయాలనుకున్నాడు తను జీవిస్తున్న తీరు సమాజం పట్ల గౌరవం ప్రజల పట్ల ప్రేమ వాత్సల్యాలను చూపే తీరు తనకు తాను కమ్యూనిస్టు అభిమానిని ప్రకటించుకున్నాడుఇంతలో ఉద్యమనేత కూర రాజన్నతో పరిచయం ఏర్పడి ఆయన పరిచయం అతనికి ఎంతోగానో ఉపయోగపడింది ఆయన పట్టుదల ఆయన పోరాటపటిమా మాటలు ఇతనిని మరింత ముందుకు సాగ నడిపాయి

## ఈ విప్లవ పార్టీలో ప్రజలను

యువతను సాయదులుగా తీర్చిదిద్దాడు అన్నింటిలో ముందుండి నడిపాడు ఇంకా కొంత ప్రజానీకం నిద్రపోతున్న జంతువుల ఉన్నారని అరవలేని, లేవలేని, కనీసం తోక ఆడించలేని పరిస్థితిలో ఉన్నారని, ఈ సమాజం డబ్బున్న వారి స్వర్గం డాలర్(ణశీశ్రీశ్రీవతీ ణవఎశీషతీఋంఎ )డెమోక్రసీ అని నిరంతరం చెప్పేవాడుఈ తరుణంలో కొంతమంది విప్లవకారులు అమరులైనారు ఇక్కడి ప్రజలకు ఆదర్శ వీరులైనారు వారి పోరాటం వారి త్యాగం సంజీవ్ కు మరింత విప్లవ కర్తవ్యాన్ని నేర్పాయి మోకాళ్ళ మీద కూర్చొని బతకడం కంటే,నిలబడి చావడం మేలని అమరుడు జాపాట మాటలు ఇతని ఎంతగానో ప్రభావితం చేశాయి కామ్రేడ్ దేగల సుభాష్ జరిపిన చర్చలు ఇతని పూర్తిగా మార్చాయి. డాక్టర్ అయ్యి రోగాలు నివారించడం కంటే ఈ సమాజానికి పట్టిన వ్యాధిని తొందరగా నిర్మూలించాలి అని దోపిడీ లేని వ్యవస్థకు సాయుధ పోరాటం ఏకైక మార్గం నిర్ణయించుకున్నాడు విప్లవ మార్గంలో వెళ్తున్న నాకు విజయమో...వీర స్వర్గమో...తప్ప వెనుతిరిగే ప్రసక్తి లేదనుకున్నాడు శత్రువు మనల్ని ఓడించొచ్చు కానీ...? నిర్మూలించలేడు నేను పోరాడుతాను ఈ యుద్ధంలో నేను గెలుస్తాను అనేవాడు సంజీవ్ సంజీవ్ ఏ గ్రామానికి వెళ్లిన ఈ గుడానికి వెళ్లిన ప్రజలు ఆనందంతో స్వాగతం పలికేవారు అందుకే అన్నాను...సంజీవ్ ఎక్కడ ఉన్నా విప్లవ అగ్గి రవ్వను రాజేస్థాడనిఈ తరుణంలో ఒక ఆమ్రేడ్ యొక్క లొంగుబాటుతో సంజీవ్ను జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది. అప్పుడు సంజీవ్ విప్లవ దళాలు ప్రతి గ్రామానికి చేరుకున్నాయి సంజీవ్ ప్రతి సమస్యను ఎక్కువ శాతం తన చిరునవ్వుతోనే విముక్తి చేసేవాడు సంజీవ యొక్క జీవితంలో ఇది ప్రముఖ పాత్ర పోషించింది అనేకమంది యువకులు పార్టీలో చేరారు ప్రజలు వీరికి పెద్ద ఎత్తున విప్లవ జేజేలు తెలియజేశారు జిల్లా కార్యదర్శిగా నియమించిన నాటి నుండి నూతన విప్లవ యంత్రశీగాణ్ణి పెంపొందించే బాధ్యత చేపట్టాడు. అందులో ప్రధాన అంశం విప్లవ వ్యతిరేక శక్తులను కనిపెట్టి శిక్షించడం దీన్ని సంజీవ్ సమర్థవంతంగానే నిర్వహించాడు 2001లో మే హైదరాబాద్ లో అరెస్ట్ అయి, చర్లపల్లి జైలు జీవితం గడిపి 2002 లో బేయిలు పై విడుదలయి కొద్ది రోజుల తర్వాత సంజీవ్ తన కుటుంబాన్ని కలుసుకున్నారు తన పిల్లలను గుండెలకు హత్తుకున్నాడు తన భార్యకు ఒక బాధాకరమైన వార్త చెప్పాడు నేను అనారోగ్యంగా ఉన్నాను అని అయినా నాకేం కాదులే అని తనకు తానే ధైర్యం చెప్పుకున్నాడు అంతలోనే సంజీవ్ విప్లవ గురువైన కామ్రేగల సుభాష్ ఎన్కౌంటర్ వార్త వినబడింది జిల్లాలో గ్రామాలు అలర్ట్, పార్టీ సింపతైజర్లు, పార్టీ శ్రేణులు అందరూ అలర్ట్, ఒక ద్రోహి సమాచారంతో సిపిఎంఎల్ జనశక్తి కేంద్ర కమిటీ సభ్యులు డే గ ల సుభాష్



ఎన్కౌంటర్ లో మరణించారు ఎన్నో చిత్రం హింసల మధ్య ఎదురు కాల్పులని చిత్రీకరణ పార్టీ ఎక్కడుందని, నాయకులు ఎవరు అని, సంజీవ్ నాయకత్వం ఎక్కడ ఉందని, సంజీవ్ దళం ఎక్కడ ఉందని, ప్రశ్నించి చిత్రహింసలు పెట్టినాకామ్రేడ్ సుభాష్ పోలీసులకూ వారి బలగాలకు ఒకే సమాధానం ఇచ్చాడు విప్లవానికి అతని అవసరం ఎక్కడ ఉంటుందో సంజీవ్ అక్కడ ఉంటారని సమాధానం ఇచ్చాడు దేగల సుభాష్ నేను అతను కోరుకున్నప్పుడు మాత్రమే అతను ఎక్కడుంటాడో తెలుస్తుందని అంతకంటే నాకేం తెలియదని నేనేమీ చెప్పలేనని సమాధానం ఇచ్చాడు దేగల సుభాష్ అతను ఎప్పుడు విప్లవ మార్గాన్ని అనుసరిస్తాడు అని అతను నా విప్లవ వారసుడని సంజీవ్ ను పోలీసుల మధ్యలోనే కొనియాడారు తాను విప్లవ మార్గంలోనే పయనిస్తాడని చెప్పాడు సుభాష్ ఎన్కౌంటర్ తర్వాత మరో ముఖ్యమైన బాధ్యత విప్లవ సైన్యాన్ని నిర్మించడం సైనిక శిక్షణ వారందరికీ

# నె కోరిగిన సంజీవ్ జీవిత చరిత్ర

మెదటి పేజీ తరువాయి




అధిపతిగా ఉంటూ 150 నుండి 200 కామ్రేడ్స్ ను విప్లవ సైనికులుగా తయారు చేశాడు కామ్రేడ్ సంజీవ్, నిద్ర హారాలు లేక గొంతులో కంతి సమస్య తీవ్రతరమైంది భార్యకు చెప్పిన మాటలు గుర్తొచ్చాయి నా ఆరోగ్యం బాగాలేదని అంతలోనే 2004 చర్చలు విప్లవ పార్టీలకు రాజ్యానికి మధ్య చర్చలు పెద్ద ఎత్తున సాయుధులను బహిర్గతం చేసి రాజ్యం వారిని బలి తీసుకున్నది. అయినా చర్చల సమయంలో మా విప్లవం అంతకుముందు ఊగిసలాటలో ఉంది. ఇప్పుడే ఎంతో పటిష్టమైందని గర్జించి చెప్పాడు సంజీవ్ మేము సోషలిజం నిర్మూలించాలనుకుంటున్నము మేము శాంతిని కోరుకుంటున్నాం, మేము ఈ దేశ అన్ని ఉద్యమాల్లో అంతర్భాగం బాహ్యభాగం మేము మాక్సిస్టు, లెనినిస్టు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతు న్నామన్నాడు ఆ ఆవేశపు జ్వాలలు ప్రతి గ్రామానికి అలుముకున్నాయి తరతరాల దోపిడీకి గురైన వర్గం నిద్రలేచింది సుభాష్ ఎన్కౌంటర్ తర్వాత ప్రజలు యువత తిరిగి పార్టీలో చేరడం జరిగింది. ఇంతలోనే సొంత తమ్ముడు మంతూరి కనకయ్యను కామ్రేడ్ జాన్సన్ ను మల్లుపల్లి గ్రామంలో పట్టుకొని శవాలు చేసి శవాలను కాల్చి ఎన్కౌంటర్ పేరు పెట్టారు అన్న జాడ చెప్పమని పొలం పనికి వెళ్లిన సొంత తమ్ముడు మంతూరి కనకయ్యను చిత్రహింసలు చేసి కొట్టి చంపారు అయినా.... తండ్రి చావుతో గాని తమ్ముడు చావుతో గాని సంజీవ్ వెనుతిరగకుండా పార్టీలోనే తను నమ్మి సిద్ధాంతం కోసం ప్రజల కోసం విప్లవ మార్గంలోనే కొనసాగాడు సంజీవ్ కొంతకాలం తర్వాత ఇదే సమయంలో తన అరెస్టు అన్ని గ్రామాల ప్రజలు ప్రజాస్వామికవాదులు కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలు చేశారు తన ప్రాణానికి ఎలాంటి హాని జరగవద్దని అతనిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని ప్రతి ప్రజాస్వామిక వాది నినదించారు మేమందరం కూడా పలు పత్రికలతో మాట్లాడి బే షరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు వెంటనే సంజీవ్ ను కోర్టులో హాజరు పరిచి ఎలాంటి ప్రాణహాని జరగకుండా జైలుకు పంపారు కొంతకాలంగా జైల్లోనే జైలు జీవితం గడిపి విడుదలయ్యారు సంజీవ్ జైలు జీవితం అనుభవిస్తున్న కాలంలోనే చర్చల ప్రతినిధి శాంతి దూత కామ్రేడ్ రియాజ్ బదనకల్ ఎన్కౌంటర్జనశక్తి పార్టీకి సంజీవ్ కు కోలుకోలేని దెబ్బ బదనకల్ అమరులు రియాజ్, కామ్రేడ్ గౌతమ్,కామ్రేడ్ రాజు విజయ్ లు అమరులైనారు కామ్రేడ్ గౌతమ్ సొంత గ్రామమైన చిట్టాపూర్ ముద్దుబిడ్డ ఉమ్మడి మెదక్ జిల్లా వాసి అమరులయ్యారు పార్టీకి ప్రజలకు నాయకత్వాన్ని ఎనలేని ఎదురు దెబ్బ తగిలింది ఆ సమయాన సంజీవ్ తన సొంత తమ్ముడు తండ్రి చనిపోయిన చలించిపోకుండా తన తోటి కామ్రేడ్స్ లేరనే వార్త తెలియగానే కన్నీరు మున్నీరయ్యారు బహుశా అతనికి చివరి క్షణాల వరకు కోలుకోలేని దెబ్బ తగిలింది బెయిల్ పై విడుదలైన సంజీవ్ ఒక సందర్భంలో కలిసిన మేము కుటుంబ సభ్యులుగా మీకు ప్రశ్న వేస్తాం సమాధానం చెప్పగలవా అని అడిగితే....చిరునవ్వు నవ్వుతు అడగండి అన్నాడు...నీవు ఏర్పరచుకున్న ప్రయాణంలో నీకేమైనా జరిగితే ఎవరికి తెలియజేయాలనుకుంటున్నా వు అని అడిగితే.... అతను నవ్వుతూ అది ఎప్పుడో అప్పుడు ఎదురవుతుంది ఇది వాస్తవమే అంటూ.... నా విప్లవ పోరాటంలో విజయమో...వీర స్వర్గమో...ఎంతో మంది వీరులు ఈ ప్రయాణంలో అమరులైనారు. వారందరూ ఎవరికీ తెలియజేస్తే నేను వారికే తెలియజేస్తానన్నాడు మెల్లిగా అయినా నా ప్రజలకు నా శక్తి మేరకు నా వంతు కర్తవ్యాన్ని నెరవేరుస్తున్నాను నన్ను తమ బిడ్డలుగా ఆదరించిన ప్రజానీకానికి నా విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నాను నాకు నా ప్రజలకు మధ్య అనుబంధం విడదీయరానిది అనేవాడు నా గతాన్ని గుర్తు చేసుకుంటే నేను నీతిగా నిజాయితీగా పట్టుదలతో విప్లవాన్ని పటిష్టం చేయడానికి కృషి చేశాను అన్నాడు, నాతోటి కామ్రేడ్స్ ఆత్మీయులు నా నుండి దూరం అవుతున్నందుకు బాధగా ఉందని మొదటిసారిగా కన్నీరు కార్చాడు ఉద్యమ స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్తానన్నాడు నా ప్రజలు విప్లవ దీక్ష అనుభవాలను మూటకట్టుకొని పోతున్నాను అన్నాడు సామ్రాజ్యవాదం ఎక్కడున్నా దానికి వ్యతిరేకంగా పోరాడుతానన్నాడు ఒకవేళ నేను సుదూర ప్రాంతంలో ఉన్నప్పుడు నాకు అంతిమ గడియలు సమీపిస్తే చివరిగా నన్ను నాకు అన్నం పెట్టిన ప్రజలనే గుర్తుచేసుకుంటాను అన్నాడు నా తల్లికి,నా భార్యకు, నా పిల్లలకు, నా అక్కలకు, నా తమ్ముని కుటుంబానికి, నా అక్కల కుటుంబాలకు దూరమవుతున్నాను వదిలిపోతాను వారందరికీ నేను ఆస్తులు అంతస్తులు ఇవ్వలేదనే బాధ నాకు ఆణువంత కూడా లేదు వారి కోసం నేనేమీ అడగను వారిని ప్రజలే కాపాడుకుంటారు అని నవ్వుతూ....నిరంతరం చెప్పేవాడు ఇంతకన్నా నేనేం చెప్పలేను అంటూ భావాలు వ్యక్తం చేయడానికి పదాలు కరువు అవుతున్నాయని అందువల్ల ప్రజల కోసం నేనెప్పుడూ పోరాడుతానని నా ఈ మార్గంలో నాకు విజయము వీర స్వర్గము అంటూ సంజీవ్ నిరంతరం చెప్పేవాడునాకు రెండు పెద్ద లక్ష్యాలు ఉన్నాయి అనేవాడు ఒకటి యుద్ధం చేస్తూ రాజ్యాధికారాన్ని

## ఆకునూరు గ్రామ కాంగ్రెస్ కమిటీ నియామకం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు చేర్యాల మండల అధ్యక్షులు మంజ మల్లేశం ఆధ్వర్యంలో శనివారం ఆకునూరు గ్రామ కాంగ్రెస్ కమిటీని నియమించారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆకుల రాజు వరుసగా రెండవసారి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆకుల రాజు మాట్లాడుతూ మండలంలో అతి పెద్ద గ్రామం అయిన ఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులుగా వయస్సులో,అనుభవంలో పెద్దవారు ఉన్నా పార్టీ నాకు మరోసారి అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉన్నా, బాధ్యతగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తా అని తెలిపారు.గ్రామ శాఖ కమిటీలో ఉపాధ్యక్షుడిగా పెద్ద ముత్తని పోశయ్య,యూత్ అధ్యక్షుడిగా ఉడుత బాలరాజు,యూత్ ఉపాధ్యక్షుడిగా పొడాల శివకృష్ణలను నియమించారు.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ కొలిపాక వెంకటయ్య,సెక్రటరీ సయ్యద్ అజారుద్దీన్, కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఘన విజయం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. తెలంగాణ ఆర్టీసీ ఎన్నికల్లో ఎన్ఎంయూ,టీఎంయూ బలపరిచిన ఏఐటీయూసీ ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) ఎనమిది వేల పైచిలుకు ఓట్లతో రాష్ట్ర గుర్తింపు సంఘంగా ఘన విజయం సాధించిందని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అందే అశోక్ అన్నారు.శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ చౌరస్తా వద్ద రోడ్డుపై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇది కార్మికుల విజయమని,ఎర్రజెండాపై నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికులు గతంలో యాబై ఆరు రోజుల సమ్మెలో అండగా నిలిచామని,కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ భద్రత, వేతనాలు,పెండింగ్ బకాయిల చెల్లింపు,ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం ప్రభుత్వంలో విలీనం చేయడానికి ఎంప్లాయిస్ యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. తమను ఆదరించిన డ్రైవర్లు,కండక్టర్లు,కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య,నంగి కనకయ్య,పాల సాయిలు,గూడెపు సుదర్శన్,మ్యాక లింగం,నంగి సత్తయ్య, ఎగుర్ల ఎల్లయ్య,శ్రీనివాస్ రెడ్డి,పరమశేఖర్, పోషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిఆరెస్ చేసిన మోసాలు వివరించాలీ



మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక అక్టోబర్ 10 సిద్దిపేట:బిఆరెస్ హయాంలో చేసిన అవినీతిపై రీల్ చేసి సోషల్ మీడియా వేదికగా నిరూపిస్తే లక్ష రూపాయలు పట్టణం కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందిస్తాం.అవినీతి చేసిన డబ్బులతో 10 సవత్సరాలు పండుగ అంటూ ప్రజలను ఎమ్మెల్యే హరీష్ రావు మోసం చేస్తున్నాడు.తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పండుగలు జరుపుకొనికే బిఆరెస్ నాయకులకు సిగ్గు లేకుండా పోయింది. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కెసిఆర్ కుటుంబం కబ్జాలు అవినీతికి పాల్పడింది. సిద్ధిపేటలో బిఆరెస్ నాయకులు భూ కబ్జాలు చేశారు అన్ని ఆధారాలతో బయటపెడుతా. కెసిఆర్ కుటుంబం చేసిన అవినీతిని కక్కిస్తాం. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు.మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలీ. సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్.10 సంవత్సరాలు ఏదో సాధించాం అని హడావుడి చేస్తున్న బిఆరెస్ నాయకులు పండుగలు చేయడం కాదు అని 10 సంవత్సరాలు కెసిఆర్ కుటుంబం అధికారం అడ్డుపెట్టుకొని చేసిన అవినీతీ లెక్కలు దమ్ము ఉంటే బయటపెట్టాలి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు బిఆరెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు భూకబ్జాలపై అన్ని లెక్కలు ప్రజల ముందు ఉంచాలి అని అన్నారు. 10 సంవత్సరాలు బిఆరెస్ హయాంలో సిద్ధిపేటలో అవినీతి జరిగినట్లు ఆధారాలతో రీల్ చేసి సోషల్ మీడియా వేదికగా పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చి నిరూపిస్తే పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు బహుమతి అందజేస్తాం అని అన్నారు. 10 సంవత్సరాల సిద్ధిపేట జిల్లా సంబరాలు కాదు ప్రజలకు బిఆరెస్ చేసిన మోసాలు వివరించాలీ అని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ కుటుంబం భూకబ్జాలు అవినీతికి పాల్పడింది అని అవినీతి ద్వారా సంపాదించిన డబ్బులను కక్కిస్తాం అని అన్నారు. అవినీతి చేసిన డబ్బులతో 10 సవత్సరాలు పండుగ అంటూ ప్రజలను ఎమ్మెల్యే హరీష్ రావు మోసం చేస్తున్నాడు అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పండుగలు జరుపుకొనికే బిఆరెస్ నాయకులకు సిగ్గు లేకుండా పోయింది అని అన్నారు. సిద్ధిపేటలో బిఆరెస్ నాయకులు భూ కబ్జాలు చేశారు అని అన్నినాధారలతో బయటపెడుతా అని అన్నారు. కెసిఆర్ కుటుంబం చేసిన అవినీతిని కక్కిస్తాం అని సిద్ధిపేటలో జరిగిన భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు పనిచేస్తున్నారు అని అన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది అని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో పదేళ్లపాటు ప్రజలు మద్దతు ఇవ్వాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్యాదారి మధు గయాజుద్దీన్ అర్షద్ హుస్సేన్ విజయ డానియల్ నజ్జు బాబా ఫయాజ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తో బీఆర్ఎస్ చీకటి ఒప్పందం




మనప్రజాప్రతినిధి// తెలుగు దినపత్రిక అక్టోబర్ 10 చిన్నకోడూరు.: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ను మోడి అమితాషా లు ఎన్నికల కమిషన్ ను తన గుప్పిట్లో పెట్టుకొని ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పేరు తో పేదోడి ఆయుధమైనటువంటి ఓటు హక్కును హరించివేస్తుంటే రాహుల్ గాంధీ తో పాటు ప్రతి పక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తునా నిరసనలు చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ హరీష్ రావ్, కేటీఆర్ లు నోరు మేధాపకుండ ఉండడం వారు బీజేపీ తో పెట్టుకున్న చీకటి ఒప్పందం తేటతెల్లంఅయ్యిందాని ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతు దేశ వ్యాప్తంగా సుమారు 13 కోట్ల ప్రతి పక్షల ఓట్లను కేంద్రం లో వున్నా బీజేపీ ప్రభుత్వం కొల్లాగొడుతుంటే హరీష్ రావ్ మాత్రం తమ ఉనికిని చాటుకోవడం కోసం జిల్లా వారోత్సవాల పేరుతో డ్రామాలు ఆడడం సిగ్గుచేటన్నారు. 10 ఏండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేట జిల్లా ప్రజలను దగా చేసిన హరీష్ రావ్ దమ్ముంటే 23 జిల్లాల్లో వారోత్సవాలు నిర్వహించలని డిమాండ్ చేసారు. ప్రాజెక్టు ల పేరుతో కోట్లు దండుకొన్న హరీష్ రావ్ రైతులకు మాత్రం సరైన నష్ట పరిహారం ఇవ్వకుండా రైతులను ముంచింది మీరు కాదా అని ప్రశ్నించరు.59 జీవో పేరుతో దళితుల భూములను గుంజుకొని ఫామ్ హౌస్ లు నిర్మించుకొన్న హరీష్ రావ్ అతని అనుచరులు సిద్దిపేట పేట ప్రజలకు బే షరత్ గా క్షేమాపణలు చెప్పాలన్నారు. చివరికి ప్రభుత్వనికి ప్రజలకు వారధిగా వుండే విలేకర్ల భూములు గుంజుకొన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా గడిచిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిద్దిపేటలో బిఆర్ఎస్ అభ్యర్థినీ పెట్టకుండా బీజేపీ కీ వత్తస్ పలకడం మరోసారి బీజేపీ, బి ఆర్ఎస్ ల చీకటి ఒప్పందం బయటపడిందాన్నారు. మీరు ఒప్పంధాలు,ఎన్ని జిమ్మిక్కులు చేసిన సిద్దిపేటలో బీజేపీ, హరీష్ రావ్ లను సిద్దిపేట ప్రజలు నమ్మరన్నారు రాబోయే సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్త చాటడం కాయమన్నారు ఈ కార్యక్రమం లో నాయకులు పొన్నాల రాజేష్, ఉడుతా జయంత్, అంతగిరి చెంద్ర శేఖర్,గొట్టిపర్తి చంద్, ద్యావ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రపురి కాలనీ డివిజన్ లోని సమస్యలను పరిష్కరిస్తా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ చంద్రపురి కాలనీ డివిజన్ 02 పరిధిలోని ఆనంద్ నగర్ కాలనీలో పర్యటించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ కు కాలనీవాసులు పూల బొక్కే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ... గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం వారి స్వలాభాల కోసమే పది సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు. డివిజన్ లో చాలా సమస్యలు ఉన్నాయని వాటిని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానాని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో డివిజన్ లో అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని అభివృద్ధికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, శంకర్రావు తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయంతో రైతులకు తప్పని తిప్పలు

## రైతు గోస వినబడుతలేదా రైతు బాధ కనబడత లేదా




మునిపల్లి రిపోర్ట్ అక్టోబర్ 10(మనప్రజాప్రతినిధి) :మునిపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి పాండు ప్రభుత్వ వైఖరి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విద్యుత్తు కోతలు రైతుల పాలిట శాపంగా మారాయని రైతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయినా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో అన్నదాతలో ఆందోళన మొదలైందని మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ రైతులు కూలీలు కరెంటు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి పాండు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ రైతుకు ఇచ్చిన గౌరవాన్ని గుర్తు చేశారు రైతు కంట్లో కన్నీరు కారిస్తే రాజ్యానికే శాపమని కెసిఆర్ పాలనలో రామరాజ్యం చూసామని ఇప్పుడు రావణ రాజ్యం కనిపిస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కర్రు కాల్చి కాంగ్రెస్ను ఇంటికి పంపుతారని జోస్యం చెప్పారు. గ్రామాలలో రాత్రిపూట కరెంటు అంతరాయంతో పిల్లలు విద్యార్థులు, వృద్ధులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ సరఫరా సక్రమంగా అందించి రైతులకు సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 24 గంటల విద్యుత్ అందించి రైతులను ఆదుకోండి

## పొలంలో ఎడ్లను మేపుతూ రైతుల నిరసన



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. రైతాంగానికి నిరంతరాయంగా ఇరవై నాలుగు గంటల విద్యుత్ అందించి ఆదుకోవాలని బాధిత రైతులు శనివారం మండలంలోని ఆకునూరు గ్రామంలో ఎండిపోయిన వరి చేనులో ఎడ్లను మేపుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు కంతుల నర్సయ్య మాట్లాడుతూ.. తాను పది ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని, లక్షల్లో పెట్టుబడులు పెట్టి పండిస్తున్న వరి పంట చేతికందే దశలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక నీళ్లు పారగా పొలం పూర్తిగా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కనీసం పదిహేను గంటలు అయినా విద్యుత్ ను అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు. కార్యక్రమంలో రైతులు శెట్టె మల్లయ్య,సందబోయిన వెంకటేష్,పస్తం మల్లేష్,కనకయ్య, రాములు,రాజుతదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి




మన ప్రజాప్రతినిధి దినపత్రిక,కొమరవెల్లి, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. సర్ పేరుతో దేశంలో ఓటర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగిస్తున్న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని రోజు కొమురవెల్లి మండల కేంద్రంలో సిఐటియు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తాడూరు రవీందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ బిజెపి పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ బిజెపి వ్యతిరేక ఓట్లను తొలగించాలని బిజెపి ఆర్ఎస్ఎస్ చెప్పినట్లుగా జ్ఞానేశ్ కుమార్ వ్యవహరిస్తూ దేశంలో పదమూడు కోట్లకు పైగా ఓట్లను తొలగించి బిజెపి పార్టీ గెలిచే విధంగా చేశాడని ప్రతిపక్ష పార్టీల ఓట్లను ప్రధానంగా మైనార్టీ దళిత ఓట్లను తొలగించడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నాడని బిజెపి పార్టీకి అనుబంధంగా పనిచేస్తున్నాడని అందుకే కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ కమిషనర్ పదవికి ఆయన అనర్హుడాన్ని తాను వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియ పూర్తిగా నిలిపివేసి తీసివేసిన ఓట్లను మళ్లీ చేర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం,ప్రజా సంఘాల నాయకులు తేలు ఇస్తారి,మ్యకల కృపాకర్,పాకనాటి బాలు,మల్లం అంజయ్య,గాంధారి శ్రావణ చారి,ఆరుట్ల దయనదు, నూకల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ నిరసన కారులపై లాఠీచార్జి అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి.సిఇసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మరియు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో విద్యార్థి, యువత, వామపక్ష, సిజేపి సంస్థల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కారులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పారా మిలిటరీ, పోలీసు బలగాలు జరిపిన లాఠీచార్జి, అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం, అమానుషం అని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి తీవ్రంగా ఖండించారు. 2026, అక్టోబర్-10, శనివారం రోజు ఎస్ఐఆర్ ను రద్దుచేయాలని, 13 కోట్ల ఓట్లను తొలగించడాన్ని, అందులోను ముఖ్యంగా ఆదివాసి, దళిత, క్రిష్టియన్, ముస్లీం ఇతర మైనారిటీ వర్గాల ప్రజల ఓట్లను తొలగించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ శాంతియుతంగా నిరసన తెలుపబానికి ఢిల్లీకి చేరుకుంటున్న మహిళ, విద్యార్థి, యువత పట్ల కేంద్రంలోని బీజేపీ మనువాద నరేంద్రమోదీ ప్రభుత్వ పోలీసులు అనుసరించిన వైఖరి రాజ్యాంగ బద్ధమైన ఆర్టికల్ 19కి వ్యతిరేకం అని మండిపడ్డారు. ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మణిపూర్, గోవా రాష్ట్రాలలో ప్రభుత్వ అసెంబ్లీ పాలన గడువు 2027, మార్చినెల నాటికి పూర్తి కావస్తున్నదని, ఏప్రిల్ నాటికి తిరిగి ఎన్నికలు జరుగోబోతున్న క్రమంలో ఓట్ చోరి ప్రభావం, పై ఐదు రాష్ట్రాలలో కూడ ఉండవచ్చు అనేది విపక్షాల ఆందోళన న్యాయమైనదని అన్నారు. ఈ ఏడాది ఎప్రిల్, మే నెలలో అస్సాం, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు విపక్షాలకు పెద్ద గుణపాఠాలు అందించాయని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సిన పాలకులు, అందుకు విరుద్ధంగా వ్యవహారిస్తూ, ప్రజాస్వామిక వ్యవస్థలను ధ్వంసం చేయడం దుర్మార్గమని అన్నారు. వారి రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రశ్నించి, పోరాడే శక్తులను మ్యాగీ నక్సలైట్లు, తీవ్రవాదులు, పాకిస్థాన్ ఏజేంట్లు, తుకుడే తుకుడే గ్యాంగులుగా చిత్రికరించి, వారిపై పెద్ద ఎత్తున పౌరరక్షణ దళాల పేరిట ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ లాంటి మతోన్మాద ప్రవేట్ అల్లరిమూకలచే బెదిరింపులు, హింసాత్మక చర్యలకు పాల్పపడేలా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఎన్నికల వ్యవస్థ యొక్క స్వతంత్రతను దెబ్బతీసిన జ్ఞానేష్ కుమార్ చేత రాజీనామా చేయించి, ఎస్ఐఆర్ ను రద్దుచేయాలని బీజేపీ నరేంద్రమోదీ ప్రభంత్వాన్ని షేక్ షావలి శనివారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# జ్ఞానేశ కుమార్ ను చీఫ్ ఎలక్షన్ కమిషన్ బాధ్యతల నుంచి తప్పించాలి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అక్టోబర్ 10 సిద్దిపేట.:ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే వివాదస్పద సర్ ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని వివాదాస్పద సర్ ప్రక్రియకు కారణమైన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను చీఫ్ ఎలక్షన్ కమిషన్ బాధ్యతల నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తూ యూ ఎస్ పి సి సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్లో నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూ ఎస్ పి సి సిద్దిపేట జిల్లా రాష్ట్ర నాయకులు తిరుపతి రెడ్డి, నగేష్, సత్తయ్య లు మాట్లాడుతూ 2023 కు ముందున్న చట్టాన్ని రద్దు చేసి, పాలకులకు అనుకూలమైన వ్యక్తులతో ఏర్పడిన ఎలక్షన్ కమిషన్ వివాద స్పద నిర్ణయాలతో ముందుకు వెళుతున్న సందర్భంగా ఎలక్షన్ కమిషన్ ను రద్దు చేస్తూ, 2023 కు ముందున్న స్వతంత్ర ఎలక్షన్ కమిషన్ ను పునరుద్ధరించాలని, 2025 కు ముందున్న ఓటరు లిస్టులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అస్యక్షులు వలి అహ్మద్, టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కిష్టయ్య, టిపిటిఎఫ్ నాయకులు ఎస్.కనకయ్య,యుటిఎఫ్ నాయకులు కృష్ణ, ప్రవీణ్ కుమార్, రాంచంద్రం, శివ లింగం, రాములు, కిషన్,టీపిటిఎఫ్ నాయకులు, జానకి రాములు,అమ్మన నర్సింహా రెడ్డి, ర్యాకం మల్లేశం, శివాజి, హరి కృష్ణ, పిల్లిరాములు, సుధాకర్, గోపాల్ రెడ్డి, ఎల్లయ్య,భాస్కర్, యాదయ్య,డిటిఎఫ్ నాయకులు, మధుసూదన్ రెడ్డి, రాజయ్య, రాములు, నర్సింహులు, రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ...

**-తొమ్మిది రోజుల పాటు ఆడపడుచుల సంబరాలు అంబరాన్నంటేలా జరగాలి**

**-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే పండుగ బతుకమ్మ**

**-జనగామ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపు కోవాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జనగామ నియోజక వర్గ ప్రజలకు,ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులకు ఆయన హృద యపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెప్పే బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయం. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటలతో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలు మహిళల్లో ఆనందోత్సాహాలను నింపుతాయి. తరతరాలుగా కొనసాగుతున్న బతుకమ్మ సంస్కృతి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది. తెలంగాణ నేలతో,ప్రకృతితో,ప్రజల జీవన విధానంతో విడదీయలేని అనుబంధం కలిగిన పండుగ బతుకమ్మ. పూలను పూజిస్తూ ప్రకృతి లోని అందాలను ఆరాధించడం,మహిళలంతా ఒకచోట చేరి పాటలు పాడుతూ,ఆటలాడుతూ సంబరాలు చేసుకోవడం ఈ పండుగ ప్రత్యేకత. తెలంగాణ గ్రామీణ జీవన సంస్కృతిని, మహిళల ఐక్యతను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు మన ప్రాంతీయ వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి. తెలంగాణ ఉద్యమంలోనూ బతుకమ్మ పండుగ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. రాష్ట్ర సంస్కృతి,అస్తిత్వానికి ప్రతీకగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. మన పండుగలు,ఆచార వ్యవహారాలు,సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు వాటి గొప్పతనాన్ని భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలు ప్రతి ఇంటా సంతో షాన్ని నింపాలని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆడపడుచులందరూ కుటుం బ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని కోరారు.

## గుర్రంపోడులో ఘనంగా నోముల భగత్ కుమార్ పుట్టినరోజు వేడుకలు
## రక్తదానం చేసిన అభిమానులు...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక గుర్రంపోడు, అక్టోబర్ 10:గుర్రంపోడు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగలవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఈ వేడుకలను వైభవంగా నిర్వహించాయి.మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం, హాలియా పట్టణంలో భగత్ అభిమానులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు జరిపారు. స్థానిక రామాలయంలో మాజీ ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అభిమానులు తరలిరావడంతో హాలియా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్‌కు పార్టీ శ్రేణులు భారీ గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ వ్యాప్త పార్టీ కార్యకర్తలు, నాయకులతో పాటు గుర్రంపోడు మండలానికి చెందిన అభిమానులు ఈ పుట్టినరోజును పురస్కరించుకుని రక్తదానం చేశారు. కార్యకర్తలు, నాయకుల రాకతో హాలియా పట్టణం మొత్తం గులాబీ మయంగా మారింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభిమానులు,ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గులాబీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువులను నింపేందుకు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ప్రత్యేక చొరవ



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ అక్టోబర్10:సాగర్ ఎడమ కాలువ ద్వారా తాగునీటిని విడుదల చేసిన నేపథ్యంలో ఐలాపురం తోపుచెర్ల గ్రామాల చెరువులను డి-30 కాలువ ద్వారా నింపేందుకు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.ఈ సందర్భంగా రైతులతో కలిసి కాలువ వద్దకు వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామాల చెరువులకు నీటిని విడుదల చేసి నింపేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో పర్యటిస్తూ రైతుల సమస్యలను తెలుసుకుని, గ్రామాల తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు చెరువుల్లో నీరు నిల్వ ఉండేలన్నారు.రైతులకు, గ్రామ ప్రజలకు నీటి కొరత తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి చెరువులను నింపాలని సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్య, స్థానిక రైతులు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇల్లంతకుంట
## ఏ ఆధ్వర్యంలో పడిపూజ,అన్న ప్రసాదం వితరణ




మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 10 అక్టోబర్:ఇల్లంతకుంట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం లో అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇల్లంతకుంట ఏ అధ్యక్షురాలు అల్లాడి సంగీత ఆధ్వర్యంలో ఉదయం అభిషేకం, రాత్రి పడి పూజ, అన్నప్రసాదం వితరణ పూజ కార్యక్రమం లో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోనల్ ఇన్చార్జ్ అల్లాడి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించమని తెలిపారు. అదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంజర్ల మహేష్, కోల అన్నారెడ్డి ,విద్యాసాగర్ రెడ్డి,సెక్రటరి ఏర్రోజు రవితేజ, ట్రెజరర్ అంతటి శ్రీకాంత్, పి ఆర్ ఓ ఎర్రోజు అభిరామ్ శాశ్వత సభ్యులు ఎర్రోజు గోపాలచారి,తూముకుంట మోహన్ రెడ్డి,కట్ట ఎల్లారెడ్డి ,ఉప్పల వేణు,ఈ దుల రవీందర్ రెడ్డి ,నలుమాంచ శ్రీనివాస్,మెట్ట రాములు,కొట్టె వెంకటి ,జనకే రవీందర్,చీకటి మల్ల వెంకటేశం, డాక్టర్ వెన్నమనేని జగన్మోహన్, డాక్టర్ అర్కంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికలలోను...కొత్తగూడెం మేయర్ ఎన్నికల్లోను
## ఆర్టీసీ ఎన్నికల్లోను సిపిఐ...ఏఐటీయూసీ తడాఖా చూపించాం




నేరేడుచర్ల (మనప్రజాప్రతినిధి దినపత్రిక )ఆర్టీసీలో ఏఐటీయూసీ విజయం ఎర్రజెండాపై కార్మికుల నమ్మకానికి నిదర్శనం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసి) గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర స్థాయి గుర్తింపు సంఘంగా చారిత్రాత్మక విజయం సాధించడం పట్ల ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ“ఆర్టీసీ ఎన్నికల్లో లభించిన ఈ అపార విజయం కేవలం ఒక యూనియన్ విజయం కాదని, ఇది యావత్ ఆర్టీసీ కార్మికుల విజయం అని, ఎర్రజెండా, ఏఐటీయూసీ పోరాట పటిమపై కార్మికులకు ఉన్న అచంచలమైన విశ్వాసానికి ఈ తీర్పు ప్రత్యక్ష నిదర్శనం అని తెలిపారు. ఈ విజయం కోసం శ్రమించిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులకు, కార్యకర్తలకు, అలాగే కూటమిగా ఏర్పడి మద్దతు తెలిపిన ఎన్ఎంయూ,టిఎంయూ తదితర కార్మిక సంఘాల నాయకులకు హృదయపూర్వక అభినందనలు.“ అని తెలిపారు.ఇటీవల ముగిసిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలతో పాటు, ఇప్పుడు రాష్ట్రంలో అతిపెద్ద రవాణా సంస్థ అయిన ఆర్టీసీ ఎన్నికల్లోనూ ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు విజయం సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకు, ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తిస్థాయి అమలుకు, కార్మికుల సంక్షేమానికి సిపిఐ నిరంతరం అండగా ఉంటుందని, అసెంబ్లీ లోపల, వెలుపల కార్మికుల గొంతుకగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమములో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్య మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఏఐటీయూసీ ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్ ఇన్సాఫ్ మండల కన్వీనర్ ఎస్ కే సయ్యద్ పాషా ఉన్నారు

## యాదవ సంఘం సమస్యలకు ఎల్లప్పుడూ పోరాడుతూ ఉంటాము
## మండల అధ్యక్షుడు ఓరుపుల రాముల యాదవ్



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 10 అక్టోబర్ :ఇల్లంతకుంట మండలంలోని సోమరం పేట, అనంతగిరి గ్రామ యాదవ సంఘము ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన శ్రీ కృష్ణ గోపాల మండల యాదవ సంఘము కార్యవర్గాన్ని ఘనంగా మండల అధ్యక్షులు ఓరుపుల రాములు యాదవ్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో యాదవ సమస్యల పైన పోరాడతనని సంఘాలను బలోపేతం చేయాలనీ సూచించారు. మండలములోని అన్ని గ్రామాల యాదవ బంధువులు కలిసి కట్టుగా ఉండాలని, ఐక్యత తో ఉండాలని తెలిపారు. సోమారం పేట అనంతగిరి గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులను కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమములో మండల ఉపాధ్యక్షులు బాలరాజు,సెక్రటరీ అజయ్, కోశాధికారి రాజశేఖర్, జొర్ర రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఐక్యతే మన బలం- రోస్టర్ అన్యాయాన్ని తిప్పికొడదాం
## మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కల్లూరు సంజీవ



నర్సాపూర్ మన ప్రజాప్రతినిధి ముకుంద్ అక్టోబర్ 9:నర్సాపూర్: నర్సాపూర్ నియోజకవర్గం లో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ్ మాలల రోస్టర్ పాయింట్లపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “ప్రభుత్వ ఉద్యోగాలలో పాయింట్ల రోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. మాకు రావాల్సిన పాయింట్లను తొక్కేసి మాకు రావాల్సిన ఉద్యోగాలను వేరే వాళ్లకు కట్టబెడుతున్నారు. ఇది రోస్టర్ పాయింట్ కాదు, మా బతుకులను నాశనం చేసే కుట్ర పాయింట్“ అని మండిపడ్డారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు కల్పించిన రిజర్వేషన్ ఫలాలను మనకు దక్కకుండా చేస్తున్నారని, బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేసి మాలలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాలలందరూ ఐక్యంగా ఉంటేనే మనకు న్యాయం జరుగుతుందని, రోస్టర్ న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని, అవసరమైతే నియోజకవర్గం లోని అన్ని మండలలా లోని ప్రతి మాల బిడ్డను తీసుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కల్లూరి సంజీవ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడి ప్రభాకర్ యూత్ అధ్యక్షులు దాడిగా నరేష్ ఆనంద్ రావు మాల మహానాడు నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంబమయ్యాయి. కొండపాక, కుకునూరు పల్లి మండలంలోని గ్రామాలలో తీరక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకు చిత్రమే పాటగా మార్చి సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు చిన్నారులు బతుకమ్మ ఆడారు. శనివారం నుండి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబురాలు కనుల పశీడువగా జరుగనున్నాయి. మహిళలు సహజ సిద్ధమైన తీరక్క పూలతో ఇంటింటా బతుకమ్మను పేర్చి పసుపు కుంకుమలతో గౌరమ్మను చేసి భక్తిశ్రద్ధలతో పోలుస్తారు. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, ముద్దపప్పు, నానే బియ్యం, అట్ల, అలిగిన, వేపకాయ, వెన్నెముద్దల, బతుకమ్మల ఉత్సవాలు జరుగుతాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మను రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహిస్తారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు బొమ్మ రాము ఎంపిక



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక: అక్టోబర్ 10 గుర్రంపోడు :ఎస్ జీ ఎఫ్ ఐ అండర్-19 ఫుట్బాల్ విభాగంలో ఆమలూరు మోడల్ స్కూల్ విద్యార్థి బొమ్మ రాము రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లా పరిధిలో శనివారం జరిగిన ఫుట్బాల్ ఎంపిక పోటీల్లో రాము అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా తరఫున రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు.ఆమ్లూరు గ్రామానికి చెందిన శంకరయ్య కుమారుడైన బొమ్మ రాము ప్రస్తుతం స్థానిక మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ (వీూజ) చదువుతున్నారు. గ్రామస్థాయి నుంచి కష్టపడి ఆడుతూ, జరిగిన ప్రతిభా పోటీలలో తన ఆటతీరుతో అందరినీ ఆకట్టుకుని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా విద్యార్థి రామును పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాగిణి, అధ్యాపకులు జి. సత్యనారాయణ మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థి ఉమ్మడి జిల్లా తరఫున రాష్ట్రస్థాయికి ఎంపికై పాఠశాలకు, గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమని ప్రిన్సిపాల్ కొనియాడారు. భవిష్యత్తులో రాము మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు

# డబులతో జూద ఆడుతున వారిపై పోలీసుల దాడి




మఠపలి( మన పజా పతినిధి దినపతిక ) సూరాపేట జిలా మఠపలి పోలీస్ సేషన్ పరిధిలోని రఘునాథపాలె గామ శివారులో డబులతో జూద ఆడుతునారనే విశసనీయ సమాచార మేరకు మటపలి పోలీసులు దాడి నిరహిచారు. ఈ దాడిలో జూద ఆడుతున తొమిది మదిని అదుపులోకి తీసుకొని, వారి వద నుచి నగదు, దిచక వాహనాలు, సెల్ఫోన్ను సాధీన చేసుకునారు. కేసు నమోదు చేసి దరాపు చేసునారు. విశసనీయ సమాచార అదుకున మఠపలి ఎస్ఐ బి. పవీణ్ కుమార్ పోలీసు సిబదితో కలిసి రఘునాథపాలె గామ శివారుకు చేరుకొని జూద నిరహిసున పదేశలో తనిఖీలు చేపటారు. ఈ సదరగా అకడ డబులతో జూద ఆడుతున మసాన్, హసన్, సైదా వలి, నాగులమీరా, గురువులు, సైదులు, వెకటనారాయణ, జాని, సైదా నాగులమీర తొమిది మదిని అదుపులోకి తీసుకునారు. వీరి నుడి రూ.15,200/- నగదు, 6 దిచక వాహనాలు, 1 సెల్ఫోన్ సాధీన చేసుకోవడ జరిగినది. ఇకా ఎవరు ఎవరు ఉనారు అనేది కూడా ఎకయిరీ చేసునాము.చటవిరుద కారకలాపాలకు పాలడే వారిపై పోలీసులు నిఘా కొనసాగిసునారు. డబులతో జూద ఆడట, జూద నిరహిచడ వటి చటవిరుద కారకలాపాలకు పాలడితే చటపకార చరలు తీసుకోవడ జరుగుతుది అని ఎస్ఐ పవీణ్ తెలిపారు. పజలు ఇలాటి కారకలాపాలకు దూరగా ఉడాలని, తమ పరిసరాలో జూద లేదా ఇతర చటవిరుద కారకలాపాలు జరుగుతునటు తెలిసే పోలీసులకు సమాచార అదిచాలని అనారు.

# ప్రభుత్వం పోయాక హరీష్ రావు కి సిద్దిపేట మైనార్టీ నాయకుల పైన సోయి వచ్చిందా



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అక్టోబర్ 10 సిద్దిపేట.:రానున్న మున్సిపల్ ఎన్నికల్ల సందర్భంగా ఓటమి భయంతోనే ఈరోజు బీఆర్ఎస్ మైనార్టీ నాయకులకి పదవులు ఇచ్చారు.ఇన్ని రోజుల నుంచి సిద్దిపేట బిఆర్ఎస్ మైనార్టీ నాయకుల పైన ప్రేమ పుట్టుకొచ్చిందా.కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మైనార్టీ నాయకులకి న్యాయం జరుగుతుంది.సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ రైసుద్దీన్(రాషాద్), యూత్ కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ వహాబ్.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ రైసుద్దీన్ (రాషద్) మరియు యూత్ కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ వహాబ్ గార్లు మాట్లాడుతూ ప్రభుత్వం పోయాక ఎమ్మెల్యే హరీష్ రావు కి సిద్దిపేట మైనార్టీ నాయకులు గుర్తుకొచ్చారా అని వెదవ చేశారు. అదేవిధంగా గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ కూడా పదవులు ఇచ్చార అని ఘాటుగా విమర్శించారు. మరియు ఇన్ని రోజులనుండి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కి టిఆర్ఎస్ మైనార్టీ నాయకుల పైన ప్రేమ గుర్తుకొచ్చిందా అని ఆరోపించారు. గత పది సంవత్సరాలు హరీష్ రావు కేవలం మైనార్టీ నాయకులని ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేయడం జరిగిందని విమర్శించారు. అదేవిధంగా ఈ 34 నెలల్లో హరీష్ రావుకి సిద్దిపేట మైనార్టీ నాయకులు గుర్తుకు రాలేదా అని ఆరోపించారు.మైనార్టీ నాయకులు ఓట్లు వేస్తేనే కదా ఈరోజు నువ్వు సిద్దిపేటకి ఎమ్మెల్యేగా గెలిచావని మరోసారి గుర్తు చేశారు.రానున్న సిద్దిపేట ఎన్నికల భయంతోనే ఈరోజు బిఆర్ఎస్ మైనార్టీ నాయకులకు పార్టీ పదవులు ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. మరియు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మైనార్టీ నాయకులకు న్యాయం జరుగుతుందని అని అన్నారు.అదేవిధంగా ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ ల కోసం అనేక సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అని అన్నారు.అదేవిధంగా రానున్న సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో మైనార్టీల సత్తా ఏందో హరీష్ రావుకి చూపెడతామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు ఆతిఫ్,ఫిరోజ్,షన్నా, ఇమామ్,ఫైసల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్‌ది దొంగ నాటకం కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిజెపి నేత రాగి రాములు



రామాయంపేట మన ప్రజాప్రతినిధి ముకుంద్ అక్టోబర్ 10: ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలు పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని, ప్రజల్లో గందరగోళం సృష్టించి తన రాజకీయ పబ్బం గడుపుకోవాలనే ప్రయత్నమని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా ఎస్ఐఆర్ కన్వీనర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు తీవ్రంగా విమర్శించారు."ఇది అసలు ప్రజా సమస్యే కాదుడ ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేస్తే కాంగ్రెస్‌కు వచ్చిన నష్టమేమిటి? చనిపోయిన వారి ఓట్లు, ఒకే వ్యక్తికి రెండు, మూడు, నాలుగు చోట్ల నమోదైన నకిలీ ఓట్లు, భారత పౌరసత్వం లేని వ్యక్తుల అనర్హమైన ఓట్లను తొలగించకూడదా? ప్రజాస్వామ్యాన్ని కాపాడటమంటే ఇదేనా కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి!" అని ఆయన నిలదీశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలోనూ దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల సవరణలు, ప్రత్యేక పునఃపరిశీలన ప్రక్రియలు పలుమార్లు జరిగాయని, గతంలో ఇలాంటి ప్రక్రియలను అంగీకరించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎస్ఐఆర్‌పై ఎందుకు అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. గతంలో అభ్యంతరం లేని ప్రక్రియ ఇప్పుడు అకస్మాత్తుగా రాజకీయ సమస్యగా ఎలా మారిందని ప్రశ్నించారు.నకిలీ ఓట్లపై చర్యలు తీసుకుంటే కాంగ్రెస్‌కు ఎందుకంత కడుపుమంట?చనిపోయిన వ్యక్తుల పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగాలా? ఒకే వ్యక్తికి రెండు, మూడు, నాలుగు ఓట్లు ఉండాలా? భారత పౌరసత్వం లేని వారు భారత ఎన్నికల్లో ఓటు వేయాలా? ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయడం రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య పరిరక్షణ కాదా? అని రాగి రాములు ప్రశ్నించారు.ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి భారత పౌరుడి ఓటు సురక్షితంగా ఉండాలి. అదే సమయంలో మరణించినవారి పేర్లు, నకిలీగా లేదా అనర్హంగా నమోదైన ఓట్లను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిచేయాలి. అర్హులైన ఒక్క ఓటరుకూ అన్యాయం జరగకుండా చూడటం ఎంత ముఖ్యమో, అనర్హమైన నమోదులను తొలగించడం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు.ప్రజల నేరుగా మద్దతు పొంది, నిజాయితీగా ఎన్నికల్లో గెలవాలి తప్ప, నకిలీ ఓట్లపై ఆధారపడే రాజకీయాలకు ప్రజాస్వామ్యంలో స్థానం ఉండకూడదు. అర్హులైన ఓటర్లకు నష్టం కలగకుండా, చట్టబద్ధమైన విధానంలో ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడాన్ని కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేకిస్తోందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.దేశ ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమా?భారతదేశం అభివృద్ధి చెందడం, ప్రపంచ దేశాల ముందు గౌరవంగా నిలవడం కాంగ్రెస్‌కు ఇష్టం లేనట్టుగా దాని వైఖరి కనిపిస్తోందని రాగి రాములు విమర్శించారు. దేశ ప్రయోజనాల కంటే తమ పార్టీ మనుగడ, నాయకుల రాజకీయ భవిష్యత్తు, వ్యక్తిగత ప్రయోజనాలకే కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు.విదేశాలకు వెళ్లి భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడటం, దేశంలోని రాజ్యాంగబద్ధ సంస్థలపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం కాంగ్రెస్ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. "దేశం ఏమైపోయినా సరే, మా కాంగ్రెస్ పార్టీ బతకాలి, మా నాయకులు బతకాలి, అధికారంలో ఉండాలి, రాజకీయంగా లబ్ధి పొందాలి అనే ధోరణి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు నేనే ప్రత్యక్ష సాక్షిని!మెదక్ జిల్లా ఎస్ఐఆర్ కన్వీనర్‌గా జిల్లా వ్యాప్తంగా జరిగిన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించామని రాగి రాములు తెలిపారు. ప్రతి బూత్ స్థాయి నుంచి ఓటర్ల జాబితాల పరిశీలన, బూత్ స్థాయి ఏజెంట్ల పని, సంబంధిత అధికారుల చర్యలను గమనిస్తూ వచ్చామని చెప్పారు."మెదక్ జిల్లా అంతటా ఎస్ఐఆర్ ప్రక్రియను మేము నిశితంగా పర్యవేక్షించాం. నా పరిశీలనలో బీఎల్‌వోలు, ఈఆర్‌వోలు, ఆర్డీవోలు, కలెక్టర్ సహా సంబంధిత అధికారులు ఎక్కడా అనవసరంగా ఒక్క ఓటును కూడా తొలగించలేదని నేను స్పష్టం చేస్తున్నాను. ఎక్కడైనా తప్పు జరిగిందని నిర్దిష్ట ఆధారాలతో చూపిస్తే పరిశీలించాలి. కానీ ఆధారాలు లేకుండా మొత్తం ప్రక్రియనే తప్పుబట్టడం, ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం సరైన పద్ధతి కాదు" అని అన్నారు.అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని ఎవరైనా భావిస్తే, వారు సంబంధిత అధికారులను సంప్రదించి చట్టబద్ధమైన మార్గాల్లో తమ అభ్యంతరాలు తెలియజేయాలని సూచించారు. ఓటు హక్కు పరిరక్షణకు బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టుపై రాజకీయ దాడులు ఆపాలి!రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘం తన విధులను నిర్వర్తిస్తున్నప్పుడు, దాని ప్రతి చర్యను రాజకీయ కోణంలో విమర్శించడం తగదని రాగి రాములు అన్నారు. ఏ సంస్థపైనా అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో, చట్టబద్ధమైన పద్ధతుల్లో ప్రశ్నించాలి తప్ప, ప్రజల్లో సంస్థల పట్ల అపనమ్మకం కలిగించేలా వ్యవహరించకూడదని పేర్కొన్నారు.అవసరమైన సందర్భాల్లో న్యాయస్థానాలను ఆశ్రయించడం ప్రతి ఒక్కరి హక్కేనని, అయితే సుప్రీంకోర్టు సహా రాజ్యాంగ సంస్థలపై నిరాధారమైన ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు, వారి రాజకీయ వైఖరిని దేశ ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.కాంగ్రెస్ నాయకులారాడ ఇక మీ రాజకీయ నాటకాలు సాగవు!"బిడ్డా కాంగ్రెస్ నాయకులారాడ ఖబడ్దార్! ప్రజాస్వామ్యాన్ని మీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలనే ప్రయత్నాలను ఇకనైనా ఆపండి. మీకు నచ్చినప్పుడు ఓటర్ల జాబితా సరైనదని, మీకు నచ్చనప్పుడు అదే జాబితా తప్పని చెప్పే ద్వంద్వ వైఖరిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. మీ రాజకీయ పునాదులు ఎందుకు కదులుతున్నాయో ఆత్మపరిశీలన చేసుకోండి. ప్రజలను తప్పుదోవ పట్టించే నాటకాలతో ఇకపై రాజకీయ లబ్ధి పొందలేరు" అని రాగి రాములు ఘాటుగా హెచ్చరించారు.ప్రజాస్వామ్యంలో గెలుపు అనేది ప్రజల విశ్వాసంతో రావాలని, అక్రమ ఓట్లకు ఆసరాగా నిలిచే రాజకీయాలకు ప్రజలు తగిన సమాధానం చెబుతారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని ఆరోపణలు చేసినా, బీజేపీ దేశ ప్రయోజనాల కోసం, పారదర్శకమైన ఎన్నికల వ్యవస్థ కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.దేశంలోనూ, తెలంగాణలోనూ బీజేపీదే భవిష్యత్తు!దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ప్రజల మద్దతుకు నిదర్శనమని రాగి రాములు అన్నారు. రాబోయే కాలంలోనూ బీజేపీ మరింత బలపడుతుందని, దేశవ్యాప్తంగా ప్రజల ఆశీర్వాదంతో పార్టీ ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇందుకోసం పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల మధ్యకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు."కాంగ్రెస్ నాయకులారాడ ప్రజాస్వామ్యాన్ని కాపాడే పేరుతో నకిలీ ఓట్లకు రక్షణ కల్పించే ప్రయత్నాలు చేయకండి.

# కార్పొరేట్ సెలూన్లను అరికట్టాలని ఎమ్మెల్యేకు నాయీబ్రాహ్మణులు వినతి



ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక భీమవరం అక్టోబర్ 10:భీమవరం నయీబ్రాహ్మణుల కులవృత్తిని పరిరక్షించాలని, కార్పొరేట్ సెలూన్లకు సంబంధించిన సమస్యలపై చర్యలు తీసుకోవాలని భీమవరం నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వేపాడ పెద్దిరాజు, కోడూరి రామకృష్ణ కోరారు. ఎమ్మెల్యే కార్యాలయంలో భీమవరం నాయీబ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ భీమవరం ప్రాంతంలో నాయీబ్రాహ్మణులు తరతరాలుగా తమ కులవృత్తినే ఆధారంగా చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఇతర వర్గాలకు చెందిన వ్యక్తులు సెలూన్లు నిర్వహిస్తూ ఇతర రాష్ట్రాల నుండి నాయీబ్రాహ్మణ కులానికి చెందని వ్యక్తులను పనివారిగా తీసుకువచ్చి ఈ వృత్తిలోకి ప్రవేశించడంతో తరతరాలుగా ఈ వృత్తినే నమ్ముకున్న నాయీబ్రాహ్మణ కుటుంబాల జీవనోపాధిపై ప్రభావం పడుతుందన్నారు. నాయీబ్రాహ్మణుల సంప్రదాయ వృత్తిని పరిరక్షించేందుకు నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ సెలూన్లకు అనుమతులు ఇచ్చే విషయంలో నాయీబ్రాహ్మణుల జీవనోపాధి, వృత్తి ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి మా విజ్ఞప్తిని తీసుకువెళ్లి అసెంబ్లీలో మా సమస్యలపై మాట్లాడి తగిన చర్యలకు సహకరించాలని వారు కోరారు. సంఘం వైస్ ప్రెసిడెంట్ సారిక కనకదుర్గారావు, జాయింట్ సెక్రటరీ నడికూరి మనోహర్, గౌరవాధ్యక్షులు మల్లువలస పెద్దిరాజు, పొట్నూరి శ్యామ్, సాంబ్రాణి సాయి, తుందుర్రు ఏసు, బల్లంకి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం చేయూత




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక భీమవరం అక్టోబర్ 10:భీమవర భీమవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం 96 మంది లబ్ధిదారులకు రూ 91,90,675 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు భీమవరం నియోజక వర్గంలో 1156 మంది లబ్ధిదారులకు రూ 9,36,06,081ల సీఎం రిలీఫ్ ఫండ్ ను అందించామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా..
# నరసాపురంలో నియోజకవర్గ స్థాయి PGRS



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నరసాపురం అక్టోబర్10.శుక్రవారం నరసాపురం వీణా కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS)» కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పశ్రీ మరియు ఆర్డీఓ శ్రీ దాసి రాజు తో కలిసి పాల్గొన్నారు.నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను, అర్జీలను వారు స్వయంగా స్వీకరించారు. ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే సమీక్షించారు. పౌర సేవలందించడంలో ఎలాంటి జాప్యం ప్రదర్శించరాదని, ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపేలా అధికారులందరూ జవాబుదారీతనంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పరిపాలనను నేరుగా ప్రజల ముంగిటకు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

# కరెంట్ షాక్ తో కౌలు రైతు మృతి...



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో వ్యవసాయ బావి వద్ద కరెంట్ షాక్ తో కౌలు రైతు మృతి.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. మృతుడు జమాల్(30). మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. బంధువుల రోదనలు చూపురులకు కన్నీటి పరమయ్యారు. కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

## బతుకమ్మ వేడుకల్లో బాలికల ను సన్మానం చేసిన సర్పంచ్

మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట అక్టోబర్ 09:అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో సర్పంచ్ కోండి రాజ్యలక్ష్మి స్వామి ఆధ్వర్యంలో గ్రామం లోని ప్రతిభావంతులైన బాలికలకు సన్మానం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ మహిళలు,అక్కాచెల్లెళ్లు బతుకమ్మ సంబరాల సందర్భంగా పలు జాగ్రత్త పాటించాలని, తెలంగాణ సాంస్కృతి రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ పాలక వర్గం తరుపున భద్రత చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చౌడం స్వప్న నర్సింలు,

# తొమ్మిది రోజుల పాటు ఆడపడుచుల సంబరాలు అంబరాన్నంటేలా జరగాలి



మన ప్రజా ప్రతినిధిఅక్బర్‌పేట్ భూంపల్లి మండల్ సిద్దిపేట జిల్లా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపు కోవాలని సోలిపేట సతీషరెడ్డి ఆకాంక్షించారు.బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అక్బర్ పేట భూంపల్లి మండల ప్రజలకు,ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులకు ఆయన హృద యపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెప్పే బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయంవివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటలతో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలు మహిళల్లో ఆనందోత్సాహాలను నింపుతాయి.తరతరాలుగా కొనసాగుతున్న బతుకమ్మ సంస్కృతి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది.తెలంగాణ నేలతో,ప్రకృతితో,ప్రజల జీవన విధానంతో విడదీయలేని అనుబంధం కలిగిన పండుగ బతుకమ్మ. పూలను పూజిస్తూ ప్రకృతి లోని అందాలను ఆరాధించడం,మహిళలంతా ఒకచోట చేరి పాటలు పాడుతూ,ఆటలాడుతూ సంబరాలు చేసుకోవడం ఈ పండుగ ప్రత్యేకత. తెలంగాణ గ్రామీణ జీవన సంస్కృతిని, మహిళల ఐక్యతను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు మన ప్రాంతీయ వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి.తెలంగాణ ఉద్యమంలోనూ బతుకమ్మ పండుగ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. రాష్ట్ర సంస్కృతి,అస్తిత్వానికి ప్రతీకగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది.మన పండుగలు,ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు వాటి గొప్పతనాన్ని భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలు ప్రతి ఇంటా సంతో షాన్ని నింపాలని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఆడపడుచులందరూ కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా,ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని కోరారు.